## గ్రామీణ స్థాయి క్రీడాకారులను

# ప్రోత్సహించేందుకే సీఎం కప్

### ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అజీజ్ ఖాన్








**వరంగల్ స్పోర్ట్స్ జనవరి 8 అక్షర సవాల్ :**గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తుందని ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, హనుమకొండ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎండి అజీజ్ ఖాన్ అన్నారు. సీఎం కప్ 2025 రెండవ ఎడిషన్ టార్చ్ ర్యాలీ గురువారం హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం ఎదుట ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అజీజ్ ఖాన్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఔత్సాయిక క్రీడాకారులను వెలుగులోకి తీసుకువచ్చేందుకు సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో హనుమకొండ జిల్లాలోని ప్రతి గ్రామంలో క్రీడల పై అవేర్నెస్ పెంచేందుకు సీఎం కప్ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ రవి మాట్లాడుతూ గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించే ఎందుకే సీఎం కప్ పోటీలను నిర్వహిస్తున్నారు. హనుమకొండ యువజన క్రీడా అధికారి గుగులోత్ అశోక్ కుమార్ మాట్లాడుతూ సీఎం కప్ టార్చ్ ర్యాలీ రెండు రోజులపాటు హనుమకొండ జిల్లాలోని అన్ని మండలాలలో నిర్వహిస్తున్నమని చెప్పారు. మొదటి రోజు జీఎన్ఎస్ స్టేడియం నుంచి ప్రారంభమైన ర్యాలీ పబ్లిక్ గార్డెన్ అదాలత్, హంటర్ రోడ్డు, నాయుడు పెట్రోల్ పంప్, మామునూర్, వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజ్, ఐనవోలు ఆర్చ్ నుండి జడ్.పి.హెచ్.ఎస్ పున్నేలు, ఐనవోలు, వెంకటాపూర్, వనమాల కనపర్తి, తరాలపల్లి, రాంపేట కడిపికొండ, జిహెచ్ఎస్ కాజీపేట, మడికొండ, ధర్మసాగర్, జానకిపురం, మల్లికుదుర్ల, సోడషపల్లి, వేలేరు, కొత్తకొండ, ముల్కనూర్, భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, హసన్ పర్తి మీదుగా జేఎన్ఎస్ కు చేరుకుంటుందని తెలిపారు. అదేవిధంగా ఈ నెల 9 వ తేదీన కమలాపూర్ మండలం అంబాల, గూడూరు, లక్ష్మపూర్, శనిగరం, నడికూడ, పరకాల, కామారెడ్డి పల్లి, శాయంపేట, ఆరేపల్లి, తిరుమలగిరి ఆత్మకూరు, గూడెప్పాడ్, ఊరుగొండ, ఒగ్లాపూర్, దామెర, ఆరేపల్లి ములుగు రోడ్డు మీదుగా టార్చ్ ర్యాలీ తిరిగి హనుమకొండ లోని జె ఎన్ ఎస్ కు చేరుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనం కలెక్టర్ రవి, అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వరద రాజేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్లో అండర్ డ్రైనేజీకి ప్రతిపాదనలు..

# 4170 కోట్ల.. మంజూరు

### ముంపునకు గురయ్యే కాలనీల గుర్తింపు.

### పాల్గొన్న మేయర్ సుధారాణి ఎమ్మెల్యేలు కడియం ప్రకాష్ రెడ్డి నాగరాజు...









**వరంగల్, జనవరి 8 అక్షర సవాల్:**నగరంలో ప్రతిపాదిత అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యు జీ డి) వ్యవస్థపై గురువారం జీడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి శాసనసభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కే.ఆర్. నాగరాజు లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి సమీక్షంచారు.ఈ సందర్భంగా మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి సమాంతరంగా స్ట్రామ్ వాటర్ డ్రైన్ల ను ప్రతిపాదించడం అత్యంత అవసరమని సూచించారు. నగరంలో తరచుగా ముంపుకు గురయ్యే కాలనీలను గుర్తించి, ముంపు నివారణకు తగిన స్ట్రామ్ వాటర్ డ్రైన్లు డి పి ఆర్ లో పొందుపరచాలని అన్నారు. నాలాల విస్తరణ, లోతు పెంపు, నాలాలపై ఉన్న ఆక్రమణల తొలగింపు, వెంట్, కల్వర్టుల విస్తరణ వంటి అంశాలు డి పి ఆర్ లో పొందుపర్చేలా చూడాలని సూచించారు.శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, వరద నీటి ప్రవాహం ఆధారంగా తీసుకొని అవసరమైన ప్రాంతాల్లో నాలాల విస్తరణ చేపట్టడంతో పాటు వాటిని బలోపేతం చేయాలని సూచించారు.వర్ధన్నపేట శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు మాట్లాడుతూ, నియోజకవర్గాలకు అతీతంగా అధికంగా ముంపుకు గురయ్యే అవకాశమున్న కాలనీలను గుర్తించి, తొలి విడతలోనే ఆయా ప్రాంతాల్లో స్ట్రామ్ వాటర్ డ్రైన్ల ఏర్పాటు డీ.పి.ఆర్‌లో పొందుపరచాలని సూచించారు.ఈ సందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నగర అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్ట్‌కు రూ.4170 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ అమలుకు రూపొందించిన డి పి ఆర్ ను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షంచగా, శాసనసభ్యులు సూచించిన సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకొని డి పి ఆర్ ను మరింత సమగ్రంగా రూపొందించనున్నట్లు వెల్లడించారు. ఇటీవల ముంతా తుఫాన్ ప్రభావంతో నగరంలోని పలు ప్రాంతాలు దెబ్బతిన్న నేపథ్యంలో, ముఖ్యమంత్రి నగరంలో పర్యటించిన సందర్భంగా ఇచ్చిన ఆదేశాలు సూచనల మేరకు యు.జీ.డి వ్యవస్థతో పాటు స్ట్రామ్ వాటర్ డ్రైన్లను సమాంతరంగా ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇట్టి అంశం లో మంత్రులు, శాసనసభ్యుల సూచనలు, సలహాలను పరిగణలోకి తీసుకొని సమగ్ర ప్రణాళికలతో ముందుకు తీసుకువెళ్తున్నామని అన్నారు.2057 సంవత్సరం వరకు నగర జనాభా అవసరాలను దృష్టిలో ఉంచుకొని యు.జీ.డి వ్యవస్థ కు రూపకల్పన చేస్తున్నామని, అందులో భాగంగా తొలి విడతలో రూ.1000 కోట్లతో మూడు జోన్లలో పనులు చేపట్టేందుకు డి పి ఆర్ ను సిద్ధం చేసినట్లు మేయర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో నగర అభివృద్ధి, ముంపు నివారణకు సంబంధించి పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చ జరగగా, నగరాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సమగ్ర ప్రణాళిక అమలు చేయనున్నట్లు మేయర్ స్పష్టం చేశారు. ఈ సమీక్ష లో బల్దియా ఎస్ ఈ సత్యనారాయణ ఈ ఈలు రవికుమార్ మహేందర్ మాధవి లత సంతోష్ బాబు ఇరిగేషన్ ఈఈ కిరణ్ డిఈ హర్షవర్ధన్ బల్దియా డి ఈ రవి కిరణ్ ఎన్ పి డి సి ఎల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతరకు రండి..!!

### ఆహ్వానించిన మంత్రులు సురేఖ, సీతక్క





**హైదరాబాద్ జనవరి 8 అక్షర సవాల్:** జనవరి చివరి వారంలో జరిగే మేడారం మహా జాతరకు ఆహ్వానం పలుకుతూ.. తెలంగాణ రాష్ట్ర అటవీ పర్యావరణ దేవశాయ శాఖ మంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శిశు సంక్షమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కలు తెలంగాణ రాష్ట్ర తొలి, మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు ను జాతరకి రావాలని ఆహ్వాన పలికారు. గురువారం ఎర్రవెల్లి ఫాంహౌస్ కు వెళ్ళి మాజీముఖ్యమంత్రి, ప్రతిపక్షనేత కేసీఆర్ దంపతులను మేడారం జాతరకు రావాల్సిందిగా కోరగా.. తప్పకుండా వస్తానని వారికి మాటిచ్చారు. తొలిసారి తమ ఇంటికి వచ్చిన ఆడబిడ్డలకు కానుకలందించి ఆశీస్సులను కేసిఆర్ శోభమ్మ దంపతులు. అందజేశారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సబ్ ఇన్‌స్పెక్టర్, ప్రైవేట్ డ్రైవర్




**వరంగల్ క్రైమ్, జనవరి 8 అక్షర సవాల్:**వరంగల్ కమిషనరేట్ పరిధిలోని కేయూసీ (ఖఖజ) రక్షక భట నిలయంలో నమోదైన ఒక కేసుకు సంబంధించి ఫిర్యాదుదారునికి నోటీసు జారీ చేయడం, ఛార్జిషీట్‌ను త్వరితగతిన దాఖలు చేయడం, అలాగే జప్తు చేసిన వాహనాలు మరియు మొబైల్ ఫోన్‌లను విడుదల చేయడానికి లంచం కోరిన సబ్ ఇన్‌స్పెక్టర్ ఏసీబీకి పట్టుబడ్డాడు. ఫిర్యాదుదారుని నుండి రూ.15,000 లంచం తీసుకుంటుండగా సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఉ పి. శ్రీకాంత్ అతని ప్రైవేట్ డ్రైవర్ ఎం.డి. నజీర్లను తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ూజదీ) అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ ఘటనపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

**ప్రజలకు ఏసీబీ సూచన**

ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా లంచం అడిగితే, ప్రజలు భయపడకుండా వెంటనేతెలంగాణ అవినీతి నిరోధక శాఖ టోల్ ఫ్రీ నెంబర్: 1064 కు సమాచారం ఇవ్వాలని ఏసీబీ అధికారులు సూచించారు.

## తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ కమిటీ చైర్మన్ గా కేతావత్ శంకర్ నాయక్ బాధ్యతలు



**హైదరాబాద్ జనవరి 8 అక్షర సవాల్ :** ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ హైదరాబాదులోని గాంధీ భవన్ లో తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎంపీ,ఎమ్మెల్యే కంటెస్టెడ్ క్యాండెట్ సపవట్ సమన్ నాయక్ పాల్గొని శాలువాతో సత్కరించి,పుష్పగుచ్చంతో వారికి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలైనా చైర్మన్ పదవులు కాకుండా సింగిల్ లార్జెస్ట్ కమ్యూనిటీ 40 లక్షలు గల లంబాడలకు మంత్రి పదవి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు..

## టి ఎన్ జి బి ఏ క్యాలెండర్ ఆవిష్కరణ..

### ఉద్యోగులు యూనిటి తో ఉండాలి

### సంయుక్త సంచాలకులు బాలకృష్ణ.

**వరంగల్ జనవరి 8 అక్షర సవాల్:**టిఎన్జిబిఏ వరంగల్ ఫోరం యొక్క క్యాలెండర్ ను డాక్టర్ ఎం బాలకృష్ణ సంయుక్త సంచాలకులు డివిఏహెచ్ఓ వరంగల్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీఎన్జీవోస్లో ఉద్యోగులంతా.. యూనిటీతో ఉండాలని, అన్ని విభాగాలతో కలిసిమెలిసి ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి అన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ ఎంతో సంతోషకరమైన విషయమని ఆయన సందర్భంగా.. పశువర్ధక శాఖ ఉద్యోగులను అభినందించారు. ఇట్టి కార్యక్రమానికి వరంగల్ జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు గజ్జల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి గాజే వేణుగోపాల్ కోశాధికారి పాలకుర్తి సదానందం, రాష్ట్ర టీఎన్జీవిఏ అధ్యక్షులు బింగి సురేష్ లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవిఏ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఏం రమేష్ కార్యదర్శి టి గణేష్, జాయింట్ సెక్రెటరీ మాషుక్ రబ్బాని కార్యవర్గ సభ్యులు, పారవేట్స్ పాల్గొన్నారు

## నూతన షాప్ పర్చస్ రూముల్లో హమాలి కార్మికులకు హాలు కేటాయించాలి



### -డీఎంఓకు ఏఐటీయూసీ మెమోరండం

**నెక్కొండ, జనవరి 8 అక్షర సవాల్:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో హమాలి పనులు చేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు నేతృత్వంలో హమాలి కార్మికులు జిల్లా మార్కెట్ ఆఫీసర్ (డీఎంఓ)సురేఖకి గురువారం మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా కందిక చెన్నకేశవులు మాట్లాడుతూ మార్కెట్‌లో పనిచేస్తున్న హమాలి కార్మికులకు ప్రభుత్వం నుంచి కనీస వసతులు,బెనిఫిట్లు కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హమాలి కార్మికులకు ప్రతి సంవత్సరం అందించాల్సిన రెండు జతల బట్టలను జనవరి 26లోపు తప్పనిసరిగా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. మార్కెట్‌లో నూతనంగా నిర్మిస్తున్న షాప్ పర్చస్ రూముల సముదాయంలో హమాలి కార్మికుల కోసం ప్రత్యేకంగా ఒక హాలు కేటాయించాలని కోరారు. కార్మికులు విశ్రాంతి తీసుకునేందుకు,సమావేశాలునిర్వహించుకునేందుకు ఈ హాలు ఎంతో అవసరమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ సెక్రటరీ కృష్ణ మీనన్,హమాలి కార్మికులు తోట వెంకన్న,దుగ్గి రమణారెడ్డి,కూస వెంకన్న,తోట మహేందర్,ఉసిల్ల నరసయ్య,కొమ్ముల చిన్నారి,మండే అశోక్,గోసుల భద్రయ్య,బానోత్ లింగం,మనుబోతుల ఏకాంబరం,బండి రాములు,తోట రవి,సదిరం స్వామి,కోరే రవి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో

# బిజెపిని గెలిపించండి...







### బిజెపి తోటే అభివృద్ధి సాధ్యం.

### కాంగ్రెస్ ఓరుగల్లుకు చేసిందేమీ లేదు..

### అండర్ గ్రౌండ్.. జాడ ఎక్కడ?

### కాషాయమయమైన ఓరుగల్లు

### రాష్ట్ర అధ్యక్షుడు రాకతో బిజెపి శ్రేణుల్లో ఉత్సాహం

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు

**వరంగల్ చీఫ్ బ్యూరో, జనవరి 8 అక్షర సవాల్ :** రాష్ట్ర ప్రభుత్వం ఓరుగల్లుకు చేసిందేమీ లేదని, కేవలం కేంద్రం నిధులతోనే అభివృద్ధి జరుగుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు అన్నారు. గురువారం హన్మకొండ, వరంగల్ జిల్లాలో పర్యటించి ఆయన రానున్న ఎన్నికలపై కాషాయం శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. రామచందర్ రావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరంగల్ సిటీ మాస్టర్ ప్లాన్ ప్రకారం రూ. 4వేల కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందని, కానీ, అసలు ఏ పని మొదలు పెట్టలేదన్నారు. రేవంత్ సర్కార్ భూములను అమ్మి ప్రభుత్వం నడిపే పనిలో ఉందని, కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, కానీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రమా దకర స్థాయికి తీసుకెళ్లిందని మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాలతో ప్రజలకు ఒరిగిందేమీ లేదని, ప్రతిపక్ష పార్టీ నాయకుడు కేసీఆర్ ఓటీపీ లాగా ఇలా వచ్చి అలా మాయమైపోయారంటూ ఎద్దేవా చేశారు. అమృత్ స్కీమ్స్, స్మార్ట్ సిటీలు, హృదయ్ స్కీమ్స్ తో పాటు వివిధ పథకాలు, సంక్షమ కార్యక్రమాల ద్వారా వేలకోట్ల నిధులు కేటాయించిందన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. ... కేంద్ర నిధులతో త్వరలోనే కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరి నిర్మాణం జరుగుతుందని అన్నారు. కడిపికొండ నుండి భారీ ర్యాలీ లి రాష్ట్ర అధ్యక్షుడి ని గజమాలతో సత్కరించి స్వాగతం పలికిన జిల్లా అధ్యక్షులు సంతోష్ రెడ్డి హనుమకొండ జిల్లా కడిపికొండ సమీపంలోని బాపూజీ నగర్ వద్ద ఆయనకు పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి గజామలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాపూజీ నగర్ నుంచి భద్రకాళి ఆలయం వరకు భారీ బైక్ ర్యాలీతో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిజెపి హనుమకొండ వరంగల్ జిల్లా అధ్యక్షులు సంతోష్ రెడ్డి, గంట రవికుమార్, బిజెపి నాయకులు ధర్మారావు, రావు పద్మ, నాను నాయక్ బిజెపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# నెలకొరిగిన... ఉద్యమ యోధుడు..

# ఈశ్వర్ సింగ్

## పాడే మోసిన మందకృష్ణ మాదిగ..

## ఈశ్వర్ సింగ్ మృతిపై.. తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన నేతలు

## పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎంపీ బలరాం నాయక్, పలు సంఘాల నేతలు.



















**హనుమకొండ జనవరి 8 అక్షర సవాల్:** గిరిజన హక్కుల పోరాటయోధుడు, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు పో రిక ఈశ్వర్ సింగ్ మృతి పట్ల ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, మహబూబాబాద్ లోక్సభ సభ్యులు కోరిక బలరాం నాయక్ ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గురువారము హనుమకొండ గుండ్ల సింగారం పోలీస్ కాలనీ స్మశానవాటిక లో అంత్యక్రియలు జరిగాయి. మందకృష్ణ మాదిగ, ఎంపీ బలరాం నాయకులు అంతిమయాత్రలో పాల్గొని పాడే మొషారు. సుదీర్ఘకాలం పాటు ఎల్ఎచ్ పి ఎస్ లో పనిచేసి గిరిజన లంబాడి బిడ్డలకు సేవలందించారు. ఏ కష్టం వచ్చినా నేనున్నానని ధైర్యం కల్పించి మహానుభావుడయ్యాడు. ఆయన మృతి పట్ల పలు సంఘాల నేతలు కన్నీటి పర్యశీత మయ్యారు. నివాళులు అర్పించిన వారిలో.. నంగార భేరి జాతీయ అధ్యక్షులు జాటోతు కిషన్ నాయక్, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ ఉపాధ్యక్షులు మందకుమార్ మాదిగ, బల్దియా జెఎసి వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారపు భాస్కర్, కార్పొరేటర్లు రవి నాయక్, దివ్య రాజు నాయక్,అక్షర సవాల్ ఎడిటర్, ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బాదావత్ బాలాజీ నాయక్, జాయింట్ సెక్రటరీ లావుడ్యా రాజు నాయక్, రాష్ట్ర సభ్యులు రవీందర్ నాయక్, బీసీ సంక్షమ సంఘం అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, ఎస్టీ సెల్ చైర్మన్, పెద్ద తండా సర్పంచ్ గుగులోతు వినోద రవీందర్ నాయక్, బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వి ఎన్ నాయక్, గోర్ సేన జిల్లా అధ్యక్షులు ఫణి కుమార్, గుగులోత్ తిరుపతి, ఎమ్మార్పి ఎస్ జిల్లా అధ్యక్షులు సుకుమార్ మాదిగ, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మెంబర్ జవహర్, మాజీ ఎంపిటిసి నునావత్ మహేష్, ఎల్ హెచ్ పి ఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ సునీల్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు మురళి నాయక్ మోహన్ నాయక్, సిపిఎం వీరన్న, బిజెపి నాయకులు రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అతివేగంతో స్కూల్ బస్సు... ట్రాక్టర్ కు ఢీ

## గాయాల పాలైన చిన్నారులు

## పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న స్కూల్ యాజమాన్యం..

## నెక్కొండలో ట్రాక్టర్‌ను ఢీకొట్టిన ప్రైవేటు స్కూల్ బస్సు

## యాజమాన్యం పై తల్లిదండ్రుల ఆగ్రహం

## పరిమితికి మంచి... పిల్లలను ఎక్కించడంతో ఘటన..

## మామూళ్ల మత్తులో.. ఆర్టీవో అధికారులు..



**నెక్కొండ, జనవరి 8 అక్షర సవాల్:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం మంగళి తండా సమీపంలో గురువారం సాయంత్రం చోటుచేసుకున్న ప్రైవేటు స్కూల్ బస్సు ప్రమాదం తీవ్ర కలకలం రేపింది. మండల కేంద్రంలోని స్నేహ ప్రగతి హైస్కూల్‌కు చెందిన బస్సు అతివేగంతో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో అనుమతికి మించి విద్యార్థులను ఎక్కించుకున్నట్లు సమాచారం. బస్సులో ప్రయాణిస్తున్న 20 మందికి పైగా విద్యార్థుల్లో పలువురికి స్వల్ప గాయాలు కాగా,ప్రాణనష్టం జరగకపోవడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే గాయపడిన పిల్లలకు కనీస ప్రాథమిక చికిత్స కూడా అందించలేదని,సరైన వైద్యం చేయించడంలో స్కూల్ యాజమాన్యం పూర్తిగా విఫలమైందని బాధితులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అప్రమత్తమై గాయపడిన విద్యార్థులను బస్సులో నుంచి కిందికి దింపి సాయం చేయడం గమనార్హం. వారి చొరవ వల్ల మరింత ప్రమాదం తప్పినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఈ ఘటనకు అతివేగమే ప్రధాన కారణం అని స్థానికులు స్పష్టంగా ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా డ్రైవర్ ఇయర్‌ఫోన్ ధరించి సెల్‌ఫోన్‌లో మాట్లాడుకుంటూ బస్సు నడిపినట్లు స్థానికులు చెబుతుండటం మరింత ఆందోళనకు దారి తీస్తోంది. చిన్నారుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేటు స్కూల్ యాజమాన్యాల నిర్లక్ష్యంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వెల్లువెత్తుతోంది. పైగా ప్రమాదం జరిగిన వెంటనే బస్సు డ్రైవర్‌ను చితకబాదడంతో అక్కడి నుంచి పరారైనట్లు సమాచారం రావడం మరింత అనుమానాలకు తావిస్తోంది. ఈ ఘటనతో ఆగ్రహానికి గురైన విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్ కరస్పాండెంట్, డ్రైవర్‌ను నిలదీసి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. పిల్లల భద్రత విషయంలో నిర్లక్ష్యం చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరిస్తూ,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బస్సుకు చెల్లుబాటు అయ్యే

**ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉందా..**

అనుమతించిన సంఖ్యకు మించి విద్యార్థులను తరలించారా.

**డ్రైవర్‌కు సరైన లైసెన్స్ ఉందా.**

ఇయర్‌ఫోన్ ధరించి సెల్ డ్రైవింగ్ చేశారా..

అతివేగంగా వాహనం నడిపారా..అనే అంశాలపై పూర్తిస్థాయి,నిష్పక్షపాత విచారణ జరిపించాలని స్థానికులు,తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా,ప్రమాదానికి సంబంధించిన ఫోటోలు,వీడియోలు వాట్సాప్‌లో విస్తృతంగా వైరల్ కావడంతో ఘటనపై ప్రజల్లో తీవ్ర చర్చ కొనసాగుతోంది. పిల్లల ప్రాణాలతో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. బాధిత విద్యార్థి తండ్రి ఆవేదన: బస్సులో సంఖ్యకు మించి పిల్లలను ఎక్కించొద్దని పలుమార్లు కోరినా పాఠశాల యాజమాన్యం పట్టించుకోలేదు. అధిక ఫీజులు వసూలు చేయడమే తప్ప, ప్రమాదంలో గాయపడిన పిల్లలకు కనీసం సరైన చికిత్స కూడా చేయించలేదు. ఇది స్పష్టమైన ఘోర నిర్లక్ష్యం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# నూతన షాప్ పర్పస్ రూముల్లో హమాలి కార్మికులకు హాలు కేటాయించాలి

**-డీఎంఓకు ఏఐటీయూసీ మెమోరండం**



**నెక్కొండ, జనవరి 8 అక్షర సవాల్:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో హమాలి పనులు చేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు నేతృత్వంలో హమాలి కార్మికులు జిల్లా మార్కెట్ ఆఫీసర్ (డీఎంఓ)సురేఖకి గురువారం మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా కందిక చెన్నకేశవులు మాట్లాడుతూ మార్కెట్‌లో పనిచేస్తున్న హమాలి కార్మికులకు ప్రభుత్వం నుంచి కనీస వసతులు,బెనిఫిట్లు కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హమాలి కార్మికులకు ప్రతి సంవత్సరం అందించాల్సిన రెండు జతల బట్టలను జనవరి 26లోపు తప్పనిసరిగా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. మార్కెట్‌లో నూతనంగా నిర్మిస్తున్న షాప్ పర్పస్ రూముల సముదాయంలో హమాలి కార్మికుల కోసం ప్రత్యేకంగా ఒక హాలు కేటాయించాలని కోరారు. కార్మికులు విశ్రాంతి తీసుకునేందుకు,సమావేశాలునిర్వహించుకునేందుకు ఈ హాలు ఎంతో అవసరమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ సెక్రటరీ కృష్ణ మీనన్,హమాలి కార్మికులు తోట వెంకన్న,దుగ్గి రమణారెడ్డి,కూస వెంకన్న,తోట మహేందర్,ఉసిల్ల నరసయ్య,కొమ్ముల చిన్నారి,మండే అశోక్,గోసుల భద్రయ్య,బానోత్ లింగం,మనుబోతుల ఏకాంబరం,బండి రాములు,తోట రవి,సదిరం స్వామి,కోరే రవి తదితరులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ పథకంలో భాగంగా మట్టి ఆరోగ్యంపై విద్యార్థినీలకు అవగాహన



**నెక్కొండ,జనవరి 8 అక్షర సవాల్:** నెక్కొండ మండలంలోని పీఎం శ్రీ తెలంగాణ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల విద్యార్థినీలకు పీఎం శ్రీ పథకంలో భాగంగా మట్టి ఆరోగ్యం,మట్టి సారవంతం,మట్టి నమూనాల సేకరణ అంశాలపై మండల వ్యవసాయ విస్తరణ అధికారి బి.వసంత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మట్టి ఆరోగ్య పరిరక్షణ ద్వారా పంటల దిగుబడి గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. శాస్త్రీయ పద్ధతిలో మట్టి నమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహించడం వల్ల పంటలకు అవసరమైన సరైన ఎరువుల వినియోగం సాధ్యమవుతుందని వివరించారు. అలాగే మట్టి నమూనాలు ఎలా సేకరించాలి అనే విషయాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శన ద్వారా విద్యార్థినీలకు చూపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జి.శ్రీదేవి,అధ్యాపక-ఉపాధ్యాయ బృందం అరుణకుమారి,వి. మమత,ఎస్. రాజేశ్వర్,బి.అశోక్,విద్యార్థినీలు పాల్గొన్నారు.

